క్లుప్తంగా

ప్రతీఒక్కరు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి


బహుమతి ప్రదానం చేస్తున్న శ్రీనుబాబు

రామగిరి: క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రతీఒక్కరు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. మండలంలోని సెంటినరికాలనీ రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో డివిజన్ స్థాయి శ్రీపాద స్మారక క్రికెట్ టోర్నీ నిర్వహించారు. విన్నర్‌గా మంథని జట్టు, రన్నర్‌గా బోయినిపేట జట్టు నిలిచాయి. వారికి శ్రీనుబాబు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. టోర్నీ ఆర్గనైజర్లు అంజి, రఘుపతి, శ్రీనివాస్, శివ, అవినాష్‌ను అభినందించారు. మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, నాయకులు చొప్పరి సదానందం, తోట చంద్రయ్య, వనం రాంచందర్‌రావు, బర్ల శ్రీనివాస్, ముస్త్యాల శ్రీనివాస్, కోట రవీందర్‌రెడ్డి, కొప్పుల గణపతి, కండె పోచం, కాటం సత్యం, బండారు సదానందం, చారి, రాజ్‌కుమార్, కెక్కర్ల స్వరూప, రజిత పాల్గొన్నారు.

కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలి

కోల్‌సిటీ: కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలను వీడాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జాతీయ అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు కె.విశ్వనాథ్ కోరారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో శనివారం రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ముందుగా స్థానిక గాంధీచౌక్ చౌరస్తా నుంచి మార్కండేయ కాలనీ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసిన కేంద్రం, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తోందని వాపోయారు. కేంద్రం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వరదయ్య, మదార్, సహాయ కార్యదర్శి రాంసింగ్, కోశాధికారి లచ్చన్న, రాష్ట్ర నాయకులు అల్తాఫ్, టి.సాయిలు, విజయ్, రాజేందర్, గోపీనాథ్, సీహెచ్ ఐలయ్య, ఆనంద్, సంపత్, కాంతయ్య, రాంబాబు, సంగన్న, మనీష, రాజమణి, లక్ష్మి, అన్వర్ పాల్గొన్నారు.

పల్లెల ప్రగతికి కాంగ్రెస్ సర్కార్ కృషి


మాట్లాడుతున్న సారయ్యగౌడ్, తిరుపతిరెడ్డి

కాల్వశ్రీరాంపూర్: పల్లెల ప్రగతికి కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తోందని మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని మీర్జంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని పోచంపల్లిలో శనివారం సీసీరోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ సర్పంచులు మొగిలి సదానందం, రామిడి సుజాత, మాజీ ఎంపీటీసీ పోచాల సదానందం, సతీశ్, నాయకులు మునీర్, శివరామకృష్ణ, బండ మల్లారెడ్డి, ఉయ్యాల పోచాలు, బొడ్డుపల్లి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

బేసిక్ కార్మికులకు పదోన్నతి

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న 21మంది కాంట్రాక్ట్ బేసిక్ కార్మికులకు శనివారం పర్మినెంట్ కార్మికులుగా పదోన్నతి కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఫ్యాక్టరీ మేనేజర్ కార్యాలయంలో మేనేజర్ పార్థసారథితో పాటు పర్మినెంట్ యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్‌రెడ్డి పదోన్నతి పొందిన కార్మికులకు నియామక పత్రాలు అందజేశారు. యూనియన్ నాయకులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో రెండో సర్వే కొనసాగింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికకు సర్వే కొనసాగుతోంది. రేషన్ కార్డులకు 678 దరఖాస్తులు రాగా, రైతు భరోసా సర్వే పూర్తయింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహిస్తున్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు చేపట్టిన సర్వే పూర్తి త్వరలో పూర్తికానుంది. సర్వే వివరాలను కంప్యూటరీకరణ చేసే ప్రక్రియను ఎంపీడీవో పద్మజ శనివారం పరిశీలించారు. సర్వేలో ఏవో ప్రత్యూష, ఆర్‌ఐ సదయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఎస్సారెస్పీ కాలువలు

- చెత్తా చెదారంతో నిండిపోవడంతో.. చివరి ఆయకట్టుకు సాగునీరందని వైనం


ముళ్లపొదల్లో ఆనవాళ్లు కోల్పోయిన కాలువ


సాధారణ పారకంగా మారిన కాలువ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి శివారులో రూ.60 కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతలను ఎస్సారెస్పీ కాలువకు అనుసంధానించి నియోజకవర్గ పరిధిలోని అంతర్గాం, పాలకుర్తి మండలాల పరిధిలో 20వేల ఎకరాలతో పాటు టీలాండ్ భూములకు రెండు పంటలకు సాగు నీరందించడే దీని లక్ష్యం. త్వరలోనే ఎత్తిపోతలను ప్రారంభించి యాసంగికి సాగునీరందించాలని అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. అయితే ఎత్తిపోతలు ప్రారంభమైనా కాలువలు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో చివరి ఆయకట్టుకు సాగు నీరందే అవకాశాలు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉన్నా రైతులు యాసంగి సీజన్‌లో ఎస్సారెస్పీ నీటిపైనే ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది.

కాలువలకు అనుసంధానంగా ఎత్తిపోతలు..

ఎస్సారెస్పీ ప్రధాన కెనాల్ డి–83 నుంచి 27/ఎల్ మీదుగా ఉమ్మడి రామగుండం మండల పరిధిలో (అంతర్గాం, పాలకుర్తి) కాలువల కింద ఉన్న సుమారు 20వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందనుంది. ఫలితంగా బ్రాహ్మణపల్లి ఎత్తిపోతల పంపుహౌస్ నుంచి నేరుగా 27ఎల్ ప్రాంతానికి పైప్‌లైన్ల ద్వారా నీటిని ఎత్తిపోసి ఎస్సారెస్పీ కాలువల నుంచి సాగునీటి సరఫరా చేయనున్నారు. అయితే ఎస్సారెస్పీ కాలువలు పలు చోట్ల పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో పాటు లైనింగ్స్, ఫ్లోరింగ్స్ ఎక్కడికక్కడ పగిలిపోగా మరికొన్ని చోట్ల కాలువలు ఆనవాళ్లు కోల్పోయాయి. దీంతో చివరి ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

కాలువల ఆధునికీకరణకు నిధులు

డీ–83 పరిధిలో ఉన్న ఎస్సారెస్పీ కాలువల పునరుద్ధరణ పనులకు ప్రభుత్వం రూ.42లక్షలు కేటాయించింది. శిథిలావస్థకు చేరిన ప్రాంతాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పునరుద్ధరణ పనులు చేపడతాం. ఇప్పటికే పలుచోట్ల పునరుద్ధరణ పనులు చేపట్టాం. ఎత్తిపోతలు ప్రారంభమయ్యాక తప్పకుండా చివరి ఆయకట్టుకు సాగునీరందేలా ఎప్పటికప్పుడు క్షేత్ర పరిశీలన చేస్తాం.

– రమేశ్, ఎస్సారెస్పీ ఏఈ


సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలనే క్రీడా ప్రాంగణంగా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, సరైన స్థలం లేకపోవడంతో ఇలా పాఠశాల బోర్డుకు బదులు క్రీడా ప్రాంగణం అని పెట్టి చేతులు దులుపుకున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

బీసీల ఆత్మగౌరవం నిలబెట్టిన ఎన్టీఆర్


నివాళి అర్పిస్తున్న పుట్ట మధు

మంథని: బీసీలకు ఆత్మగౌరవాన్ని అందించిన మహనీయులు మాజీ సీఎం స్వర్గీయ నందమూరి తారకరామారావు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం మంథనిలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, శంకర్‌లాల్, ఆరెపల్లి కుమార్, ప్రకాశ్‌రెడ్డి, రాజుగౌడ్ పాల్గొన్నారు.

గుర్తింపు యూనియన్ సభ్యత్వ సేకరణ ప్రారంభం


మాట్లాడుతున్న మడ్డి ఎల్లాగౌడ్

గోదావరిఖని: గుర్తింపు యూనియన్ సభ్యత్వ సేకరణ శనివారం ప్రారంభించారు. ఆర్జీ–1 ఏరియా జీడీకే–1వ గనిపై జరిగిన కార్యక్రమంలో సభ్యత్వ సేకరణను ఏఐటీయూసీ కేంద్ర ఉపప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ ప్రారంభించారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు యూనియన్ ముందంజలో ఉందన్నారు. నాయకులు ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, మానాల శ్రీనివాస్, ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేశ్, నేరెళ్ల తిరుపతి, కొప్పుల లింగయ్య, పెరుమాండ్ల రమేశ్, సంపత్‌రావు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఇంటిపై దాడిని ఖండించాలి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: సాగునీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేసులు పెడుతూ ఇబ్బందులకు గురిచేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు మారుతి, కుమ్మరి శ్రీనివాస్, అచ్చె వేణు, నీరటి శ్రీనివాస్, రాకం దామోదర్, తిమోతి, జక్కుల తిరుపతి, నీరటి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, కిరణ్‌జీ, రమేశ్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం న్యూఇయర్ క్యాలెండర్‌ను జీఎం వెంకటయ్య శనివారం జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు, నాయకులు బొక్కల శ్రీనివాస్, ఎస్‌వోటూ జీఎం సంతోష్‌కుమార్, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్, సివిల్ డీజీఎం ధనుంజయ, సివిల్ ఇంజినీర్ రాజు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జీఎం సుధాకర్‌రావు

రామగిరి: సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆర్జీ–3 జీఎం సుధాకర్‌రావు ఆవిష్కరించారు. ఎస్‌వోటూ జీఎం గుంజపడుగు రఘుపతి, సభ్యులు నాగేశ్వరరావు, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

మొరాయించిన ఆర్టీసీ బస్సు


బస్సును తోస్తున్న ప్రయాణికులు

ముత్తారం: సెంటినరీకాలనీ నుంచి యైటింక్లయిన్ కాలనీకి వెళ్లే మార్గంలో ఓసీపీ–1 బంకర్ వద్ద గోదావరిఖని డిపో ఆర్టీసీ బస్సు ఆగింది. బస్సు స్టార్ట్ కాకపోవడంతో ప్రయాణికుల సాయంతో పక్కకు నెట్టారు. పెద్దపల్లి నుంచి గోదావరిఖనికి వెళ్తుండగా బస్సు ఇంజన్ వేడెక్కడంతో అక్కడే నిలిచిపోయిందని డ్రైవర్ తెలిపారు. సుమారు ఇబ్బంది పడ్డ 50మంది ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు.

తప్పిన ప్రమాదం

మంథని: మంథని అంబేడ్కర్ చౌరస్తాలో త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. స్థానిక గాంధీచౌక్ నుంచి బస్టాండ్ వైపు లారీ ఎరువుల లోడ్‌తో వెళ్తోంది. చౌరస్తాలో మూల మలుపు తిరుగుతుండగా ఫుట్‌పాత్‌లోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిమెంట్ బిల్ల విరిగి లారీ వెనుక టైరు ఇరుక్కుంది. దీంతో లారీ ఓ వైపు ఒరిగి పూల బండి మీదకు వచ్చింది. ఆ సమయంలో పూల బండి వద్ద ఎవరూ లేకపోవడంతో ప్రాణాప్రాయం తప్పింది. తోపుడు బండి స్వల్పంగా దెబ్బతింది. కాగా ఫర్టిలైజర్ యజమానులు గోదాములను పట్టణ శివారులో ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ అధికారులకు గతంలోనే కోరినట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్ తెలిపారు.

సంక్షిప్త వార్తలు

• సబ్బితంలో వేమన పద్యాలపై ప్రచారం

పెద్దపల్లిరూరల్: మండలంలోని సబ్బితం గ్రామంలో శనివారం హిందూ జ్ఞానవేదిక, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో యోగి వేమన పద్యాలపై ప్రచారం చేశారు. ఈ తరం యువతకు సులువుగా అర్థమయ్యేలా 110 పద్యాలకు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ఆధ్యాత్మిక వివరం రాశారని దేవేంద్ర, సాయిశంకర్, పంచాక్షరి, సుధాకర్, కృష్ణవేణి తెలిపారు.

• ఎలిగేడులో 21 నుంచి గ్రామసభలు

ఎలిగేడు: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెడుతున్న నాలుగు పథకాలకు అర్హులను గుర్తించేందుకు 21 నుంచి గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాస్కర్‌రావు తెలిపారు. 21న లోకపేట, నారాయణపల్లి, లాలపల్లి, బుర్హాన్ మియాపేట, 22న ధూళికట్ట, నర్సాపూర్, రాములపల్లి, ర్యాకల్‌దేవుపల్లి, శివపల్లి, 23న ఎలిగేడు, సుల్తాన్‌పూర్, ముప్పిరితోటలో గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు.

జూలపల్లి: మండలంలోని గ్రామాల్లో 21 నుంచి 23 వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీవో అనిల్‌రెడ్డి తెలిపారు. 21న నాగులపల్లె, తేలుకుంట, చీమలపేట, అబ్బాపూర్, కాచాపూర్‌లో, 22న కుమ్మరికుంట, కీచులాటపల్లె, వడ్కాపూర్, కాచాపూర్, వెంకట్రావుపల్లె, బాలరాజుపల్లె, 23న పెద్దాపూర్, కోనరావుపేట, జూలపల్లిలో గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు.

• రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

సుల్తానాబాద్‌రూరల్: పట్టణంలోని బస్టాండ్ వద్ద గల రాజీవ్ రహదారిపై శనివారం సైకిలిస్టును ద్విచక్ర వాహనదారుడు ఢీకొనడంతో ఇరువురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శ్రీరామ్‌నగర్‌కు చెందిన అబ్దుల్ కరీం తన సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా కరీంనగర్‌కు చెందిన చంద్రశేఖర్ బైక్‌పై పెద్దపల్లి నుంచి కరీంనగర్ వెళ్తుండగా సైకిల్‌ను ఢీకొన్నాడు. దీంతో ఇరువురికి గాయాలయ్యాయి. స్థానికులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు.

• వృద్ధురాలి నేత్రదానం

ఓదెల: మండలంలోని కొమిర గ్రామానికి చెందిన కొత్తిరెడ్డి రాజేశ్వరమ్మ (80) అనే వృద్ధురాలు శనివారం అనారోగ్యంతో మృతిచెందింది. కాగా బంధువుల సహకారంతో ఆమె నేత్రాలను దానం చేశారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పాల్గొన్నారు.

• శ్రీవారి సేవకు తరలిన కళాభజన బృందం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ హనుమాన్ ఆలయ శ్రీరామాంజనేయ భజన కళాబృందం సభ్యులు టీటీడీ దేవస్థానంలో శ్రీవారి సేవకు శనివారం తరలివెళ్లారు. శ్రీవారి సన్నిధిలో అఖండ హరినామ సంకీర్తన ఆహ్వానం మేరకు ఆలయ కమిటీ భజన బృందం 15 మంది సభ్యులు రాజిరెడ్డి, సదానందం, శ్రీనివాస్, సంపత్, తేజ, సర్వయ్య, లక్ష్మీరాజ్యం, సారంగపాణి, భాగ్యలక్ష్మి, శాంత, సుజాత, సరోజ, రాజయ్య వెళ్తున్నట్లు కమిటీ సభ్యుడు గడ్డం తిరుపతియాదవ్ తెలిపారు.


• ఉచిత వైద్య శిబిరం

కోల్‌సిటీ: గోదావరిఖని ప్రెస్‌క్లబ్ సభ్యుల కోసం ఐఎంఏ ఆధ్వర్యంలో స్థానిక స్వంతంత్ర చౌక్‌లోని సిగ్మా హాస్పిటల్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఐఎంఏ రామగుండం అధ్యక్షుడు క్యాస శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, జనరల్ సెక్రటరీ డాక్టర్ లక్ష్మీవాణి, మెడికల్ షాప్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ కె.రాజేందర్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పాత్రికేయులకు బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ పరీక్షలతోపాటు గుండెకు సంబంధించిన ఈసీజీ పరీక్షలు చేశారు. ప్రెస్‌క్లబ్ జనరల్ సెక్రటరీ పందిల్ల శ్యాంసుందర్, డాక్టర్లు రవీంద్ర, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు భైరం సతీశ్, పాత్రికేయులు కోల లక్ష్మన్, అల్లంకి లచ్చయ్య, జక్కం మారుతి, దయానంద్ గాంధీ, చంద్రశేఖర్‌రెడ్డి, కేఎస్ వాసు పాల్గొన్నారు.

• సేవా ట్రస్టు గౌరవ అధ్యక్షుడిగా తహసీల్దార్

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలో టీటీఎస్ అంతర్గాం కేంద్రంగా నిర్వహిస్తున్న అబ్దుల్‌కలాం సేవా ట్రస్టు గౌరవ అధ్యక్షుడిగా అంతర్గాం తహసీల్దార్, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తూమ్ రవీందర్‌పటేల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. శనివారం గౌరవ అధ్యక్షుడిని సన్మానించారు. ట్రస్ట్ చైర్మన్ అంగోతు రవినాయక్, ట్రస్టు ఉపాధ్యక్షుడు సాయికిరణ్, ప్రధాన కార్యదర్శి ఎలగందుల శ్రీకాంత్, కోశాధికారి అప్పాల శ్రీకాంత్, ఆర్గనైజర్లు కోల ప్రణీత్‌గౌడ్, మాడ శ్రీకాంత్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, సాయి, నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి


మాట్లాడుతున్న సీఐ రాజేశ్వర్‌రావు

గోదావరిఖని: ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని గోదావరిఖని ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు కోరారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని జీడీకే–1వ గనిపై ఏర్పాటు చేసిన సమావేశంలో కార్మికులకు ట్రాఫిక్ అంశాలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి పోలీసులకు పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రెండోసారి డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికితే జైలుశిక్షతో పాటు భారీ జరిమానా కూడా ఉంటుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్‌ఐ హరిశేఖర్, సిబ్బంది, గని అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జీఎం వెంకటయ్య

కమాన్‌పూర్: సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–2 జీఎం. వెంకటయ్య కోరారు. సింగరేణి ప్రభావిత గ్రామం పెంచికల్‌పేటలో శనివారం ఆర్జీ–2 ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా జీఎం ప్రారంభించారు. వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జీగురు రవీందర్, అధికారులు రాముడు, అనిల్‌కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ మహిపాల్, ఎస్ఎస్‌వో షరీఫ్ మహ్మద్, కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి


జ్యూట్ బ్యాగ్‌ల కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సేవా అధ్యక్షురాలు వనజా

కమాన్‌పూర్: మహిళల కోసం సింగరేణి సంస్థ ఏర్పాటు చేస్తున్న ఉచిత శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆర్జీ–2 సేవా అధ్యక్షురాలు వనజావెంకటయ్య అన్నారు. మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో సింగరేణి సంస్థ ఆర్జీ–2 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత జ్యూట్ బ్యాగుల తయారీ శిక్షణ కేంద్రాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు సింగరేణి సంస్థ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జీఎం వెంకటయ్య, ఏఐటీయూసీ బ్యాంచ్ సెక్రటరీ జీగురు రవీందర్, లీలావతి, రాముడు, అనిల్‌కుమార్, కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.

రాంగ్‌రూట్‌లో ప్రయాణం ప్రమాదకరం


అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ అనిల్

పెద్దపల్లిరూరల్: వాహనాలను రాంగ్‌రూట్‌లో నడపడం ప్రమాదకరమని ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్ అన్నారు. పెద్దపల్లిలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీలో శనివారం రోడ్డుభద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మైనర్లు వాహనం నడపొద్దన్నారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులే బాధ్యులవుతారని పేర్కొన్నారు. మద్యం సేవించి, నిర్లక్ష్యంగా నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ ఎస్సై సహదేవ్‌సింగ్, కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రవీందర్ ఉన్నారు.

కాంట్రాక్టు కార్మికుల పనివేళల్లో మార్పు లేదు

జ్యోతినగర్: ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుల పనివేళలను ప్రస్తుతం ఉన్నవిధంగానే కొనసాగించాలని శనివారం సీఐటీయూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాంసాని శంకర్ కోరారు. ఎన్టీపీసీలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మట్లాడారు. ఎన్టీపీసీ హెచ్‌ఆర్ యాజమాన్యం ఈనెల 16 నుంచి షిఫ్టు, జనరల్ షిఫ్టు పనివేళలను మార్చనున్నట్లు గత డిసెంబర్ 21న ఎన్టీపీసీ జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొందన్నారు. సదరు సర్క్యులర్‌తో కాంట్రాక్టు కార్మికులకు ఎలాంటి సంబంధం లేదని, కొన్ని విభాగాల్లో మార్చిన పనివేళలకు అనుకూలంగా కార్మికులను విధులకు రావాలని ఆదేశిస్తున్నట్లు తెలిసిందని, ఇది సరైంది కాదన్నారు. ఎన్టీపీసీ యాజమాన్యం గతంలో చేసుకున్న ఒప్పందం అమలు చేయకుండా కార్మికులను పలు రకాలుగా మానసిక ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. యూనియన్ అధ్యక్షుడు గీట్ల లక్ష్మారెడ్డి, దండ రాఘవరెడ్డి, యాకూబ్, రాజ్‌కుమార్, రవీందర్, అర్జున్, పురుషోత్తం ఉన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే


ఎలిగేడు: నారాయణపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీవో అరిఫ్

ఎలిగేడు: మండలంలోని 12గ్రామాల్లో రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు రైతుభరోసా లబ్ధిదారులను గుర్తించేందుకు శనివారం సర్వే చేశారు. సాగుచేయని భూములను గుర్తించి వారిని రైతుభరోసాకు అనర్హులుగా గుర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు. పౌల్ట్రీ ఫాంలు, బ్రిక్స్, రైస్‌మిల్లులు వంటి వాటిని గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సర్వేను తహసీల్దార్ బషీరోద్దీన్, ఏవో ఉమాపతి పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవోలు, ఆర్‌ఐ తతదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల జారీపై..

మండలంలోని 12గ్రామాల్లో రేషన్‌కార్డుల జారీపై అర్హులను గుర్తించేందుకు జాబితా ప్రకారంగా అధికారులు సర్వే చేస్తున్నారు. ఎంపీడీవో భాస్కర్‌రావు ధూళికట్ట, ముప్పిరితోట గ్రామాల్లో, ఎంపీవో అరిఫ్ నర్సాపూర్, నారాయణపల్లి, ఎలిగేడు గ్రామాల్లో సర్వే తీరును పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులకు సలహాలు, సూచనలు చేశారు.

సీపీఎం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

జ్యోతినగర్: సంగారెడ్డిలో 25 నుంచి జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని రామగుండం ఏరియా కార్యదర్శి ఎం.రామాచారి కోరారు. ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో శనివారం మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భిక్షపతి, లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, రవీందర్, పురుషోత్తం, నాగభూషణం, లక్ష్మయ్య, మల్లయ్య, రాజేందర్, నారాయణ ఉన్నారు.